సాక్షి
ఏలూరు
శుక్రవారం । 16 । ఆగస్టు । 2024



కూతురే.. కొడుకై

కూతురే కొడుకై ఓ తండ్రి చితికి నిప్పంటించింది. ఇలా తండ్రి రుణం తీర్చుకున్న సంఘటన కొండేపాడు గ్రామంలో చోటుచేసుకుంది. 8లో ▸



వదలని వరద

గోదావరిలో నీటిమట్టం తగ్గినా వేలేరుపాడు మండలంలోని గ్రామాల్లో వరద వదలడం లేదు. 27 రోజులుగా 18 గ్రామాలు జలదిగ్బంధంలోనే ఉన్నాయి. 8లో ▸



సేవలకు పురస్కారం

ఏలూరు, భీమవరం కలెక్టరేట్ల వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు ప్రదానం చేశారు. 8లో ▸

సాంస్కృతిక శోభ.. స్వాతంత్ర్య ప్రభ

- అట్టహాసంగా పంద్రాగస్టు వేడుకలు
- ఏలూరులో మంత్రి కొలుసు పతాకావిష్కరణ
- ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన విన్యాసాలు



ఉత్సాహం.. ఉత్తేజభరితం



స్వాతంత్ర్య స్ఫూర్తి.. భవితకు దీప్తి.. ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



సమ్మోహనం.. గిరిజన నృత్యం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్వాతంత్ర్య గీతాలతో విద్యార్థుల ప్రదర్శనలు, గీతాలు ఆకట్టుకున్నాయి. ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన విన్యాసాలు అబ్బురపరిచాయి. ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల శకటాల ప్రదర్శనలు వంటివి ఆకట్టుకున్నాయి.

ప్రజల ఆకాంక్షలు సాకారం చేసేలా..

ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తొలుత ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని, సూపర్ సిక్స్ పథకాలకు తోడుగా 2.0తో పేదల ఆదాయం పెంచి, వారి బతుకులు మార్చే దిశగా పాలన ఉంటుందన్నారు. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అంకితం ఇచ్చేందుకు కృషిచేస్తున్నామన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని పట్టాలెక్కించామన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. జిల్లా జడ్జి పురుషోత్తం కుమార్, కలెక్టర్ కె.వెట్రి సెల్వి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, న్యాయమూర్తులు బుల్లి కృష్ణ, ఎస్‌కేఎండీఏ పర్వీజ్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డీఆర్వో డి.పుష్పమణి, ఏలూరు ఆర్డీఓ ఎన్ఎస్‌కే ఖాజావలి, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, అధికారులు పాల్గొన్నారు. ఆర్డీసీ పీఆర్వో నరసింహం వ్యాఖ్యానం చేశారు.

ప్రగతి శకటాలు : ప్రభుత్వ శాఖల ప్రగతిని తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. పోలీసు, వ్యవసాయం, జిల్లా గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖ, రాష్ట్ర విపత్తు నివారణ తదితర శాఖలు చేపట్టిన కార్యక్రమాలపై రూపొందించిన శకటాలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఇళ్ల నిర్మాణాలపై గృహనిర్మాణ శాఖ రూపొందించిన శకటానికి మొదటి బహుమతి, శాంతి భద్రతల పరిరక్షణపై జిల్లా పోలీసు శాఖ రూపొందించిన శకటానికి రెండో బహుమతి, సాగులో మెలకువలు, సంప్రదాయ వ్యవసాయంపై వ్యవసాయ శాఖ రూపొందించిన శకటానికి మూడో బహుమతి లభించింది. విజేతలకు మంత్రి కొలుసు పార్థసారథి బహుమతులు అందజేశారు.

భళా.. నృత్య హేల

పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఏలూరు సెయింట్ థెరిస్సా హైస్కూల్ విద్యార్థులు వందనాలు వందనాలురా వీరభారతి పుత్రుల విజయగాథరా అనే పాటకు అద్భుత ప్రదర్శన చేశారు. కైకలూరుకు చెందిన జాగృతి స్కూల్ విద్యార్థులు హిందూస్థానీ నామ్ హమారా హై అనే గీతానికి చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. నగరానికి చెందిన శ్రీ శర్వాణీ స్కూల్ విద్యార్థులు అమరావతి గీతానికి చేసిన నృత్యాల్లో రాష్ట్ర ఔన్నత్యాన్ని, అన్ని రంగాల అభివృద్ధిని కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. నగరానికే చెందిన సురేష్‌చంద్ర బహుగుణ పోలీస్ హైస్కూల్ విద్యార్థులు నమోనమో భారతాంబే పాటకు చేసిన నృత్యం అలరించింది. కలిదిండికి చెందిన కలిదిండి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు కర్రలతో చేసిన నృత్య విన్యాసాలు, గోపన్నపాలెం వ్యాయామ కళాశాల విద్యార్థులు చేసిన యోగా, నృత్య విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



మది నిండా.. జాతీయ జెండా.. విద్యార్థుల ప్రదర్శన



అబ్బురం.. వ్యాయామ విద్యార్థుల విన్యాసం



ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న మంత్రి పార్థసారథి. చిత్రంలో కలెక్టర్ వెట్రి సెల్వి, ఎస్పీ ప్రతాప శివకిషోర్, జేసీ ధాత్రిరెడ్డి



భరతమాత వేషధారణలో..



భారతమాతకు జేజేలు.. చిన్నారుల నృత్య ప్రదర్శన



పోలీస్ డాగ్ విన్యాసం



అబ్బురపరచిన శకటం.. ఆరోగ్య శాఖ శకటం

న్యూస్‌రీల్

మూల స్తంభాలుగా న్యాయవ్యవస్థలు



జెండా వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తంకుమార్

ఏలూరు (టూటౌన్): రాజ్యాంగాన్ని అమలు పరచడంలో న్యాయవ్యవస్థలు మూల స్తంభాలుగా ఉన్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ అన్నారు. ఏలూరులోని జిల్లా కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. న్యాయవ్యవస్థలో పనిచేసేవారు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. న్యాయమూర్తులు పి.మంగాకుమారి, జి.రాజేశ్వరి, ఎం.సునీల్ కుమార్, ఎస్.ఉమాసునంద, బీవీ కృష్ణారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోనే సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

అమరులను స్మరించుకోవాలి



జెడ్పీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడుకుంటూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. కలెక్టరేట్‌లో ఆమె త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీఆర్వో డి.పుష్పమణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం. ముక్కంటి, కె.భాస్కర్ పాల్గొన్నారు.

జెడ్పీ కార్యాలయంలో.. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాపరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీ సీఈఓ కేఎస్ఎస్ సుబ్బారావు, డిప్యూటీ సీఈఓ నిర్మల జ్యోతి, జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం పాల్గొన్నారు.

సమగ్రతకు పాటుపడదాం



నివాళులర్పిస్తున్న ఐజీ అశోక్‌కుమార్

ఏలూరు టౌన్: ఏలూరు పోలీస్ రేంజ్ కార్యాలయంలో ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేసిన గౌరవ వందనం చేశారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమరయోధుల త్యాగఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, స్వాతంత్రం ద్వారా ప్రజలకు స్వేచ్ఛ, హక్కులు సిద్ధించాయన్నారు. దేశ సమగ్రతకు అందరూ పాటుపడాలన్నారు. ఏఎస్పీ జి.స్వరూపరాణి, రేంజ్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

డీఎస్పీకి హోం మినిస్టర్ మెడల్



మంత్రి మనోహర్ చేతుల మీదుగా మెడల్ అందుకుంటున్న డీఎస్పీ రవిచంద్ర

జంగారెడ్డిగూడెం: కేసుల దర్యాప్తులో అత్యంత ప్రతిభ కనబర్చిన జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్రకు కేంద్ర ప్రభుత్వం నుంచి యూనియన్ హోం మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్ పొందారు. పల్నాడు జిల్లాలో దిశ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీగా పనిచేసిన రవిచంద్ర ఆ సమయంలో వివిధ కేసుల దర్యాప్తులో సమర్థవంతంగా పనిచేసి ప్రతిభ చూపినందుకు గాను ఈ పురస్కారాన్ని పొందారు. ఈ మెడల్‌ను, ప్రశంసాపత్రాన్ని పల్నాడు జిల్లా నరసారావుపేటలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నుంచి గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు డీఎస్పీ రవిచంద్రను అభినందించారు.

దళిత విద్యాకమిటీ చైర్మన్‌పై వివక్ష

- జాతీయ జెండా ఎగురవేయనీయని పెత్తందారులు
- అడ్డుకున్న టీడీపీ నేతలపై చర్య తీసుకోవాలని కేవీపీఎస్ డిమాండ్

బుట్టాయగూడెం: హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్‌గా దళితుడు అయినందున స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఎగురవెయ్యకుండా అడ్డుకున్న పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓ.నల్లప్ప, అండ్ర మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ కె.బాబూరావు దళితుడు కావడంతో జెండా ఎగురవేసే అవకాశాన్ని అడ్డుకోవడం సిగ్గుచేటని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మన్‌లు జెండా ఎగురవేయాలని ప్రభుత్వం ఇచ్చిన జీఓ అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులు, టీచర్లు చెబుతున్నా పెత్తందార్లు బెదిరింపులకు దిగడం దారుణమన్నారు. ఆ జీఓని పక్కన పెట్టండి.. మేము చెప్పింది చెయ్యండి.. ఇది మా ప్రభుత్వం అని రెడ్డిగణపవరం తెలుగుదేశం నాయకులు వీర విహారం చేసి ఆదేశాలు జారీ చేయడం కుల దురంకారచర్య అని మండిపడ్డారు. అధికారులను బెదిరించి ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి పెత్తందారులైన టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

నిట్‌లో ఘనంగా వేడుకలు

తాడేపల్లిగూడెం: ప్రతిఒక్కరూ జాతీయభావం పెంపొందించుకోవాలని ఏపీ నిట్‌లో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో వక్తలు పిలుపునిచ్చారు. ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జీఆర్‌కే శాస్త్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో యువత నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. రిజిస్ట్రార్ దినేష్ శంకరరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. డీన్‌లు కురుమయ్య, వీరేష్‌కుమార్, కిరణ్‌తీపర్తి, వి.సందీప్ పాల్గొన్నారు.

ఉద్యాన వర్సిటీ తాత్కాలిక వీసీగా గోపాల్



తాడేపల్లిగూడెం: వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉపకులపతిగా డాక్టర్ కురుబా గోపాల్‌ను నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఇచ్చింది. ఇప్పటివరకు వీసీగా పనిచేస్తున్న డాక్టర్ తోలేటి జానకిరామ్ నియామకాన్ని తప్పుపడుతూ హైకోర్టు క్వాష్ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో జానకీరామ్ స్థానంలో గోపాల్‌ను తాత్కాలిక వీసీగా నియమించారు. అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్‌గా పనిచేస్తున్న గోపాల్ ఉద్యాన వర్సిటీ రిజిస్ట్రార్‌గా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా పనిచేశారు. ప్రధాన శాస్త్రవేత్తగా చీని, నిమ్మ పంటలపై విస్తృత పరిశోధనలు చేసి జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. గు రువారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఆయన పాల్గొన్నా రు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనల మేరకు ఉద్యాన రంగం రైతులకు లాభసాటిగా ఉండేలా పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు చేపడతామని వీసీ గోపాల్ అన్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేం



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలోని వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, సమన్వయకర్త సునీల్, మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్

ఏలూరు టౌన్: స్వాతంత్ర్య సముపార్జనలో ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో దేశ అభ్యున్నతికి పాటు పడాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, వైఎస్సార్‌సీపీ ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరి సునీల్‌కుమార్ అన్నారు. ఏలూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామ్య దేశంలో మనం పుట్టడం అదృష్టంగా భావించాలని రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అన్నారు. మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, పార్టీ నాయకులు సూర్యనారాయణ, ఏలూరు నగర డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేశి శ్రీనివాసరావు, సొంగ సందీప్, నగర కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, ఇమ్మానియేల్ జయకర్, కలవకొల్లు సాంబ, కో-ఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్ గురునాథ్, నీతా విజయ్ జైన్, మాజీ ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, వైఎస్‌వీ శివరావు, బండ్లమూడి సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

సేవలకు పురస్కారం



మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా జడ్జి పురుషోత్తం కుమార్, కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏలూరు ఆర్డీవో ఎస్కే ఖాజావలీ

ఏలూరు జిల్లాలో వివిధ శాఖల్లో మెరుగైన పనితీరును కనబర్చిన ఉద్యోగులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి వారిని అభినందించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, ఏలూరు



కె.అద్దయ్య (ఆర్‌డీఓ, జంగారెడ్డిగూడెం), వై.భవానీ శంకరి (ఆర్‌డీఓ, నూజివీడు), నక్కా సూర్యచంద్రరావు (ఏఎస్పీ, ఎస్ఈబీ), సుబ్బారావు (జెడ్పీ సీఈఓ), ఎస్కే హబీబ్ బాషా (జిల్లా వ్యవసాయ అధికారి), కె.మంజు భార్గవి (జిల్లా మేనేజర్, పౌరసరఫరాల సంస్థ), డాక్టర్ ఆర్.విజయరాజు (డీఆర్‌డీఏ పీడీ), బి.ప్రభాకరరావు (జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి)



ఎస్.అబ్రహం (డీఈవో), ఆర్‌వీఎస్ రామచంద్రరావు (జిల్లా సమాచార - పౌరసంబంధాల అధికారి), టి.శ్రీనివాస్ విశ్వనాథ్ (జిల్లా గ్రామ పంచాయతీ అధికారి), బి.శ్రీనివాసరావు (జిల్లా క్రీడాభివృద్ధి అధికారి), డా.సూర్య చక్రవేణి (డీసీపీఓ), పీ సాల్మన్‌రాజు (సూపరింటెండింగ్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్), జీ శ్రీధర్ (డిప్యూటీ తహసీల్దార్), వీ సాయితేజ (సీనియర్ అసిస్టెంట్)



బీ దుర్గారావు (సీనియర్ అసిస్టెంట్), ఎన్.డానీ (సీనియర్ అసిస్టెంట్), పీ బలరామకృష్ణ (సీనియర్ అసిస్టెంట్), పీ మానస (సీనియర్ అసిస్టెంట్), ఎం.రాజ్‌కుమార్ (సీనియర్ అసిస్టెంట్), ఎన్‌వీడీవీ ప్రసాద్ (డిప్యూటీ తహసీల్దార్, పెదపాడు), ఎస్.కిరణ్మయి (స్పెషల్ డీటీ, ఉంగుటూరు), జీ.కిరణ్‌కుమార్ (ఎంఆర్ఐ, భీమడోలు)



ఎంవీఎస్ భాస్కర్ (వీఆర్ఓ, ఏ.గోకవరం), ఎస్.సింహాద్రి (వీఆర్ఓ, గాంధీకాలనీ), జేఎన్ శేషగిరిరావు (వీఆర్ఓ, చాటపర్రు), జేవీ సుబ్బారావు (తహసీల్దార్, ద్వారకాతిరుమల), పీ.రమేష్‌బాబు (డీటీ, వేలేరుపాడు), కే రమేష్ (సర్వే డీటీ, జంగారెడ్డిగూడెం), పీ భోగిరాజు (వీఆర్ఓ, కట్కూరుగొమ్ము), పీ శ్రీనివాస్ (సీఎస్ డీటీ, కొయ్యలగూడెం), ఎస్కే షఫీరున్నీసా (డీటీ, చింతలపూడి), కే థామస్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్, సబ్ కలెక్టర్ ఆఫీస్, నూజివీడు), కే.రాజేష్‌కుమార్ (సీనియర్ అసిస్టెంట్, సబ్ కలెక్టర్ ఆఫీస్, నూజివీడు), జీ.గంగరాజు (సర్వేయర్, ఆగిరిపల్లి), ఎన్.సాయిశివకుమార్ (సైబర్ సెల్), బీ.శ్రీరామ్‌ప్రసాద్ (ఏఎస్ఐ, కమ్యూనికేషన్స్, ఏలూరు), ఎం.వెంకటేశ్వరరావు (హెచ్‌సీ, ఐటీకోర్, ఏలూరు), బీ ఉదయశంకర ప్రసాదరావు (ఏఎస్ఐ, నిడమర్రు)



సీహెచ్‌వీ మురళీకృష్ణ (సీఐ, సీసీఎస్, ఏలూరు), ఎల్. వీరవెంకట కిషోర్ (జూనియర్ అసిస్టెంట్, డీపీఓ), పీ.శ్రీను (డీసీఆర్‌బీ ఏలూరు), ఎన్‌వీ సుభాష్ (సీఐ, నిడమర్రు), కే రాజారెడ్డి (ఎస్సై, ఏలూరు రూరల్), కే రామకృష్ణ (సీఐ, నూజివీడు రూరల్), కే స్వామి (ఎస్సై, దెందులూరు), వీ.రాజేంద్రప్రసాద్ (ఎస్సై పెదవేగి), ఎం.జయబాబు (ఎస్సై తడికలపూడి), వీ శ్రీనివాసరావు (సీఐ, కుక్కునూరు)



ఎస్ఎస్ఎస్ పవన్‌కుమార్ (ఎస్సై, పోలవరం), జీఎస్‌పీ పవన్‌కుమార్ (ఆర్ఐ, డీపీఆర్, ఏలూరు), బీ నరేంద్రకుమార్ (ఆర్ఎస్ఐ, ఏలూరు), ఆర్.విజయ్‌కుమార్ (ఏపీపీ, ఏలూరు), పీజీ బుజ్జిబాబు (ఏడీ అగ్రికల్చర్, కేఆర్‌పురం), సీహెచ్.పవన్ కుమార్ (ఎంపీఓ, కామవరపుకోట), ఎండీ రఫీ (జూనియర్ అసిస్టెంట్, ఏలూరు), టీ.గోవిందరాజు (డీడీ, పశుసంవర్ధకశాఖ, ఏలూరు), పీ సుబ్రహ్మణ్యం (ఏడీ, ఏలూరు), పీ రాధాకృష్ణ (ఈఈ, ఈపీడీసీఎల్, జంగారెడ్డిగూడెం)



జేపీజీ నటరాజన్ (ఈఈ, ఈపీడీసీఎల్, ఏలూరు), జీవీ కృష్ణరాజా (డీఈఈ, ఏలూరు టౌన్), ఆర్.అరుణాదేవి (ఆడిటర్, ఏలూరు), పీవీవీఎస్ఎన్ చౌదరి (మెడికల్ ఆఫీసర్, ఆయుష్, ఏలూరు), బీ రూనీ (ఏఎస్ఎం, చింతలపూడి), జే.శ్రీనివాసరావు (డిప్యూటీ ఏసీ, సీటీవో, ఏలూరు), ఏ.గోపికృష్ణ (జీఎస్‌టీఓ, ఏలూరు), వై.జయశ్రీ (జూనియర్ అసిస్టెంట్, జేసీ ఆఫీస్), హఫీజ్‌ఖాన్ (సివిల్ అసిస్టెంట్ సర్జన్, చింతలపూడి ఏరియా ఆసుపత్రి), డీ రామారావు (ఎంఈఓ, కైకలూరు)



ఏ.రవికుమార్ (డ్రైవర్), వీ.రవికుమార్ (ఎల్ఎఫ్ఎం, ఏలూరు ఫైర్‌స్టేషన్), ఎంఎస్‌వీ ప్రసాద్ (ఫైర్‌మెన్, ఏలూరు), కే సూరిబాబు (ఫైర్‌మెన్, భీమడోలు), ఎల్.వరలక్ష్మి (ఫిమేల్ హెడ్‌వార్డర్, జిల్లా జైలు, ఏలూరు), డాక్టర్ కే పూర్ణచంద్రరావు (నోడల్ ఆఫీసర్), డాక్టర్ ఎస్.ఆల్బర్ట్ (పీడియాట్రిషియన్, ఏలూరు), డాక్టర్ ఎంకేఎన్ గణేష్ (మెడికల్ ఆఫీసర్, కోయిదా), డాక్టర్ ఎన్.నిఖిల్ (ఎల్ఎన్‌డీ పేట), సీహెచ్‌కే దుర్గాప్రసాదలింగం (డివిజనల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, ఏలూరు)



ఎస్.సాగర్ (ఫొటోగ్రాఫర్, డీపీఆర్ఓ), కే ధనుంజయరాజు (ఎస్ఈ, ఏలూరు), డీ.రాజశేఖర్ (ఏఈఈ, ఇరిగేషన్), ఎం.శ్రీనివాస్ (ఎల్‌డీఎం, ఏలూరు), యు.శ్రీదేవి (ఆర్ఎం, చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు, ఏలూరు), పీఎస్ రాజాచామర్తి (ఎస్‌బీఐ మేనేజర్, కెనాల్‌రోడ్డు, ఏలూరు), కేజేఎస్ఎల్ కుమారి (గ్రేడ్-1 లైబ్రేరియన్, నర్సాపురం), ఏ.శారదారాణి (డీడీ, మార్కెటింగ్, ఏఎంసీ, ఏలూరు), ఎండీవీ శ్రీనివాసరావు (ఏడీ మార్కెటింగ్, ఏఎంసీ), పీ.గణేష్ (స్విమ్మింగ్ కోచ్, ఏలూరు)



జీ.వెంకట శేఖర్ (టేబుల్ టెన్నిస్ కోచ్, ఏలూరు), బీ రమేష్ (సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి), మజ్జి అప్పలనాయుడు (జైలర్, ఏలూరు), ఎండీ మదానీ (ఆర్‌టీఓ, జంగారెడ్డిగూడెం), కే.శ్రీహరి (ఆర్‌టీఓ, ఏలూరు), ఎం.రాము (ఏఓ, డీటీసీ కార్యాలయం, ఏలూరు), ఎన్‌వీ విఠల్ (ఎంవీఐ, ఏలూరు), పీ ప్రేమావతి (అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, ఏలూరు), ఈ తులసి (చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్, ఏలూరు), ఆర్.లక్ష్మి (జూనియర్ అసిస్టెంట్, ఏలూరు)

సీసీ రోడ్డు శిలాఫలకం ధ్వంసం



సూర్యచంద్రరావుపేటలో ధ్వంసం చేసిన శిలాఫలకం

ద్వారకాతిరుమల: ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలోని సూర్యచంద్రరావుపేటలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని కొందరు టీడీపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో స్థానిక రామాలయం పక్క వీధిలో సీసీ రోడ్డును నిర్మించారు. ఆ రోడ్డు ప్రారంభోత్సవ సమయంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఐదు రోజుల క్రితం కొందరు టీడీపీ కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగా ట్రాక్టర్‌తో ఈ శిలాఫలకాన్ని ఢీకొట్టి, ధ్వంసం చేసినట్టు స్థానికులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రారంభమైన దాడులు, విధ్వంసాలు ఇంకా కొనసాగుతున్నాయనడానికి ఇదొక నిదర్శనంగా చెప్పొచ్చు.

తప్పని పడవ ప్రయాణం



ఎదవల్లి ఎద్దెలవాగు వద్ద నీటమునిగే ఉన్న వంతెన



ఎద్దెలవాగు వంతెన వద్ద పడవ ప్రయాణం

వేలేరుపాడు: భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం గురువారం రాత్రి 19.9 అడుగులకు తగ్గినా వేలేరుపాడు మండలంలో గిరిజన గ్రామాలను గోదావరి వరద వదలడం లేదు. పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వల్ల వేలేరుపాడు నుంచి కొయిదా వెళ్లే రహదారిలో టేకూరు వాగు వద్ద వంతెన గురువారం బయటపడింది. కానీ ఎద్దెల వాగు వంతెన ఇంకా నీటిలోనే ఉంది. దీంతో గత 27 రోజులుగా వేలేరుపాడు మండలంలో దిగువనున్న 18 గిరిజన గ్రామాలు జలదిగ్బంధనంలోనే ఉన్నాయి. ఎద్దెల వాగు వద్ద పడవ పైనే ప్రయాణం సాగిస్తున్నారు.

కూతురే.. కొడుకై తండ్రి చితికి నిప్పు

రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి



కొండేపాడు ఏటిగట్టు వద్ద తండ్రి చితికి దహన సంస్కారాలు చేస్తున్న కుమార్తె కాకి దేవీశ్రీప్రియ

పెంటపాడు: తమను ఎంతో ప్రేమతో పెంచిన కన్నతండ్రి లేడన్న వార్త ఆ కుమార్తెలను దుఃఖ సాగరంలో ముంచెత్తింది. తండ్రి రుణం కొంతైనా తీర్చుకుందామని తన తండ్రి చితికి నిప్పంటించి తన రుణం తీర్చుకుంది. వివరాల్లోకి వెళ్తే కొండేపాడు గ్రామానికి చెందిన కాకి సత్య సూర్యచంద్రరావు (40) ప్లంబింగ్ వర్క్ చేస్తుంటాడు. రోజువారీ పనిలో భాగంగా బుధవారం సాయంత్రం పని ముగించుకొని తణుకు నుండి మోటార్‌సైకిల్‌పై స్వగ్రామానికి వస్తుండగా వెనుక నుండి గుర్తుతెలియని కారు తణుకు వై-జంక్షన్ ఢీకొట్టగా చంద్రరావు అక్కడి కక్కడే మృతి చెందాడు. కాగా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం గురువారం స్వగ్రామం తీసుకొచ్చిన మృతదేహాన్ని చూసి భార్య పార్వతి, బీటెక్ చదువుతున్న పెద్దకుమార్తె దేవీశ్రీప్రియ, రెండో కుమార్తె ప్రీతిలు గుండెలవిసేలా రోధించారు. అనంతరం అంత్యక్రియలు చేసేందుకు వారసులు లేకపోవడంతో పెద్దకుమార్తె తన తండ్రికి చితికి నిప్పంటించింది.

మహిళ మృతదేహం గుర్తింపు

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లిలో వివాహిత అదృశ్య ఘటన విషాదంగా ముగిసింది. ముదినేపల్లికి చెందిన కోడే లక్ష్మీభవానీ(32) ఈ నెల 8న కనిపించకుండా పోయింది. దీనిపై స్థానిక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై డి వెంకటకుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న కాలువలో మహిళ మృతదేహం లభ్యమైంది. అది లక్ష్మీభవానీ మృతదేహం అని బంధువులు గుర్తించినట్లుగా ఎస్సై వెంకటకుమార్ తెలిపారు. ఆమె కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించినట్లు ఆయన చెప్పారు.

బాల్యవివాహం నిలుపుదల

ముదినేపల్లి రూరల్: మండలంలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ వివాహాన్ని గురువారం రాత్రి పోలీసులు అడ్డుకున్నారు. వివరాల ప్రకారం మైనర్ బాలికకు గురజ వేణుగోపాలస్వామి ఆలయంలో వివాహం జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో స్పందించిన పోలీసులు కల్యాణమండపానికి చేరుకొని వివరాలు సేకరించగా పెళ్లికుమార్తె వయసు కేవలం 17 సంవత్సరాలు మాత్రమే ఉన్నట్లు తేలింది. దీనితో పోలీసులు ఇరువర్గాలకు నచ్చజెప్పి పెళ్లిని నిలిపివేశారు.